# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

**Report on**

## Blood Donation Camp
## Organized by NSS Cell
## 8 November 2017




**Blood donation camp on 8th November 2017 to Area Government Hospitals Blood Bank, Indian Red Cross**

**Submitted by: Dr K V V Raaju – NSS Programme Officer, MITS**

Blood donation is one of the most significant contributions that a person can make towards the society. It is not harmful for an adult if blood is donated. The body of the donor can regenerate the blood within few days. It poses no threat to the metabolism of the body.

On 8th November 2017 at MITS dispensary, NSS CELL - MITS organized a blood donation camp. Principal Dr. C. Yuvaraj, Dean Administration, Dr. Narayana of Blood Bank - Area Hospitals, Mr Srinivasulu of Indian Red Cross, NSS program officer Dr. K. V. Raaju, NSS volunteers and donars gathered at the blood bank gate with great enthusiasm and spirit. Principal cut the ribbon and opened the camp. He expressed, 'MITS NSS CELL organizes the blood bank camp twice every year.' He added, 'MITS students and NSS volunteers are ready to donate blood any time'. Dean administration said that people with rare blood group should come forward to donate blood.

Students came forward in great numbers to donate blood from 11 am to 3 pm. Totally, 235 units with different groups were collected by the blood bank. Students were given refreshments - fruit, biscuit and juice. The heads of the departments, Deans, teaching and non-teaching staff visited the camp and encouraged the students. PG students- MBA & MCA participated in good number.

**Paper Clips:**



రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో

మిట్స్ విద్యార్థుల రక్తదానం

తిరుపతి బ్యూరో, అక్షరన్యూస్

మిట్స్ ఇంజినీరింగ్ కాలేజీ నందు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో సుమారు 200 పై గా విద్యార్థులు రక్తాన్ని దానం చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు. మిట్స్ యెన్.ఎస్.ఎస్ మరియు మదనపల్లె లో ని రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో రక్త దాతలకు కొదవ లేదని ఏ సమయం లో నైనా మా విద్యార్థులు ముందుండి రక్తాన్ని దానం చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారని అన్నారు. ఎవరైనా ఈ సమయంలో నైనా మా యెన్.ఎస్.ఎస్ వారిని సంప్రదించ వచ్చని తెలిపారు. రక్త దానం ఎందరికో జీవితాన్ని ఇస్తోన్నదని, 18 వయసు నిండిన ప్రతి ఒక్కరు రక్త దానం చేయవచ్చని, అన్నారు. స్వచ్ఛంద రక్త దానం చేసేవారు నిజాయితీగా మరియు ఆరోగ్యము గా ఉండాలని, లేనిచో వారి లోని జబ్బు లు ఇతరులకు సోకుతాయని అన్నారు. 18 ఏళ్ళ పైబడి 45 కిలోల బరువు కలిగిన వ్యక్తి మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చని అన్నారు. మిట్స్ యెన్.ఎస్.ఎస్ ఆఫీసర్ డాక్టర్ రాజు మాట్లా డుతూ మా కళాశాల విద్యార్థులు అత్యవసర సమయాలలో ఎంతో మందిని రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడారని అందుకు వారిని అభినందించ తగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యాక్రమం లో ఇండియన్ రెడ్ క్రాస్ జాయింట్ సెక్రటరీ పి.శ్రీనివాసులు డాక్టర్. నారాయణ మిట్స్ డాక్టర్ చెన్నైయ్య, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్. శ్రీమంత బసు తదితరులు పాల్గొన్నారు.

Under Red Cross society, a blood donation camp was conducted in MITS on Wednesday. In this camp 203 students participated and donated their blood. Principal Dr.C.Yuvaraj told that it is necessary to donate blood to save the people. He mentioned that the people who are above 18 years old and weight of 45 can donate the blood once in three months. He congratulated the students who have come forward to donate the blood to save the lives of people. Indian Red cross Joint secretary P.Sreenivasul, Dr. Narayana, MITS doctor Chennaih, Dean Administration Dr.Sreemanth Basu participated in this event



మిట్స్‌చే రక్తదాన శిబిరం

కురబలకోట, నవంబర్ 8 ప్రభాతవార్త : మిట్స్ ఇంజనీరింగ్ కళాశా లలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 203మంది విద్యార్థులు పాల్గొని రక్తదానాన్ని ఇచ్చారు. మిట్స్, ఎన్ఎస్ఎస్, మదనపల్లె రెడ్‌క్రాస్ సొసైటి వారి ఆధ్వర్యంలో ఈ శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి కాపాడాలన్నారు. ఆరోగ్యవంతులైన 18ఏళ్ళ పైబడి 45కిలోల బరువు కలిగిన వారు మూడు నెలలక్కోసారి రక్తదానం చేయవచ్చునని ఆయన తెలిపారు. మిట్స్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ రాజు మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులు అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం పట్ల అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ జాయింట్ సెక్రటరీ పి.శ్రీనివాసులు, డాక్టర్ నారాయణ, మిట్స్ డాక్టర్ చెన్నై ప్రసాద్, డీన అడ్మినిస్ట్రేట్ డాక్టర్ శ్రీమంతుబసు విద్యార్థులు పాల్గొన్నారు.

Thu, 09 November 2017
epaper.vaartha.com//c/23561627



మిట్స్‌లో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

కురబలకోట: ఒకరి రక్తదానం మరొకరికి కొత్త జీవితాన్ని ఇస్తుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జాయింట్ సెక్రటరీ పి. శ్రీనివాసులు అన్నారు. అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం బుధవారం జరిగిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా ఆపత్కాలంలో ప్రాణాలను కాపాడే రక్తదానమే గొప్పదన్నారు. అనంతరం మిట్స్ ప్రిన్సిపాల్ యువరాజ్ మాట్లాడుతూ ఏ సమయంలోనైనా ఎవరికైనా రక్తదానం చేయడానికి మిట్స్ విద్యార్థులు సిద్ధంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

## (UGC - AUTONOMOUS)

## ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కురబలకోట, న్యూస్‌టుడే:** మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్, మదనపల్లెకు చెందిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మిట్స్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు రెండు వందల మంది విద్యార్థులు పాల్గొని రక్తదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. యువకులు రక్తదానంలో ముందుండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రక్తదానంతో ఇతరులకు ప్రాణదానం చేసినవాళ్లం అవుతామని, అందువల్ల ప్రతి ఒక్కరూ రక్తదానంలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, డీన్ డాక్టర్ శ్రీమంతుబసు, డాక్టర్ నారాయణ, వైద్యులు చెన్నయ్య, ఎన్‌ఎస్‌ఎస్ పీవో డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

## విద్యార్థుల రక్తదానం

**కురబలకోట:** రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు, డాక్టర్ నారాయణ, చెన్నయ్య, శ్రీమంతబసు, తదితరులు పాల్గొన్నారు.



మిట్స్‌లో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Thu, 09 November 2017
epaper.andhrajyothy.com//c/23561276